## తూంకుంట కళాశాలలో రక్తదాన శిబిరం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** తూంకుంటలోని విశ్వవిశ్వాని కళాశాలలో రక్తదాన శిబిరం జరిగింది. బుధవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంట విశ్వవిశ్వాని కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొని 59యూనిట్ల రక్తాన్ని జనని వాలంటరీ బ్లడ్ సెంటర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా బ్లడ్ సెంటర్ ఫౌండర్ లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ విశ్వవిశ్వాని విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ సమాజసేవలో పాల్గొనటం అభినందనీయమన్నారు. విశ్వవిశ్వాని కళాశాల ప్రసిడెంట్ జిఎస్ఎస్ వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎం.మదన్‌మోహన్, డాక్టర్ ఎస్.శ్రీకాంత్‌లు రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. డైరక్టర్లు డా.చక్రవర్తి, ప్రొ.మీర్‌ఇర్ఫాన్ ఉల్ హాక్, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ రాఘవ, హెచ్‌ఓడి డా.ఎపి గాయత్రి, ఎన్‌ఎస్‌ఎస్ పిఓలు పి.శ్రీకాంత్‌గౌడ్, ఎం.శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.





రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట వర్కర్స్ యూనియన్ నేతలతో కలిసి ధర్నా చేస్తున్న పంచాయతీ సిబ్బంది

### వారంలో వేతనాలు ఇవ్వకుంటే సమ్మె నోటీస్

డిఆర్‌ఓకు పంచాయతీ సిబ్బంది స్పష్టీకరణ

2

# ఇంటర్ టెన్షన్ లేకుండా..

**రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యా మండలి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగాయి. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా శాంతిభద్రతలను పరిరక్షించేందుకు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద

**ప్రశాంతంగా మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం**

**పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అధికార యంత్రాంగం**

**కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు**

సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలులోకి తీసుకువచ్చారు. కమిషనరేట్ పరిధిలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాసేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా షాద్‌నగర్, మొయినాబాద్, మహేశ్వరం డివిజన్లకు చెందిన డిసిపిలు పరీక్షా కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని కేంద్రాల్లో పరిస్థితి పూర్తిగా ప్రశాంతంగా ఉందని, పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించబడుతున్నాయని అధికారులు తెలిపారు.

**మేడ్చల్‌లో ఐదు పరీక్షా కేంద్రాలు**

**మేడ్చల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 271 మందికి గాను 264 మంది హాజరయ్యారు. అదే విదంగా స్ఫూర్తి జూనియర్ కళాశాలలో 311 మందికి గాను 291 మంది, రెడ్ సన్ జూనియర్ కళాశాలలో 247 మందికి గాను 241 మంది, ఎన్ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో 289 మందికి గాను 284 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు అధికారులు వెల్లడించారు.



షాద్‌నగర్‌లో ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డిసిపి శిరీష

## కలెక్టర్ ముమ్మర తనిఖీలు

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** జిల్లాలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వాహణను మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించి తనిఖీలు చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని తూంకుంటలోని సాయితేజ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీలో, ఉప్పరిపల్లిలోని ఎక్సలెన్షియా జూనియర్ కాలేజీలో జరుగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఏర్పాట్లను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. పరీక్షలు పూర్తి జరిగే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సజావుగా నిర్వహించేలా చూడాలని కలెక్టర్ సూచించారు. పరీక్షలు జరుగుతున్న తరగతి గదులలో తిరిగి విద్యార్థులు పరీక్షలు రాయటాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మంచినీరు, లైట్లు, ఫ్యాన్లు మెడికల్ సౌకర్యాలు ఉన్నాయా అని జిల్లా ఇంటర్మీడియట్ అదికారిని అడిగి



శామీర్‌పేట మండలంలో ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్న మేడ్చల్ కలెక్టర్ మనుచౌదరి

తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో మొత్తం ఎంత మంది పరీక్షలు రాసే విద్యార్థులు ఉన్నట్లు, అందులో గౌర్హాజరు ఎంతమంది అయినట్లు అడిగి తెలుసుకున్నారు. సిసికెమెరాలు పనిచేస్తున్నాయా అని అడిగి పరిశీలించారు. సిసి కెమెరాల డిస్‌ప్లేరూం నుంచి ప్రతి పరీక్ష గదిని పరిశీలించారు. పరీక్షా పత్రాలను ఏ సమయానికి ఒపెన్ చేశారని, పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తరువాత కూడ పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతించారా అని కాలేజీ యాజమాన్యం సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కలెక్టర్ పర్యటనలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కిషన్, శామీర్‌పేట మండల తహసీల్దార్ సుచరిత, తదితరులు పాల్గొన్నారు.

**తొలి రోజు 68,169మంది హాజరు**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు మొత్తం 70,268మంది విద్యా ర్థులు పరీక్షలకు రావాల్సి ఉండగా తొలిరోజు 68,169మంది విద్యార్థులు పరీక్ష లకు హాజరు అయినట్లు, 2099మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు మేడ్చల్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కిషన్ పేర్కొన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లాలో మొదటి రోజు ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలలో సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష ప్రశాంతంగ సజావుగా జరిగినట్లు వివరించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, జిల్లా వ్యాప్తంగా 151 ఇంటర్ పరీక్షా కేంద్రాలు ఉండగా తొలిరోజు పరీక్షలు ప్రశాంతంగ జరిగినట్లు ఆయన తెలిపారు.



పోలీసుల అదుపులో నిందితులు

## ఫ్యాక్టరీ కార్మికులే టార్గెట్

**జోరుగా గంజాయి వ్యాపారం**

**బీహార్ ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు**

**షాద్‌నగర్/పరిగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** షాద్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. ఫరూక్ నగర్ మండలం చింతగూడ గ్రామ పరిధిలోని శ్రీ బాలాజీ పౌల్ట్రీ ఫామ్‌లో టికెదార్‌గా పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన ఆత్మ మహతో తన స్వరాష్ట్రం నుంచి గంజాయి తెచ్చి, చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి బూర్గుల, కాశిరెడ్డిగూడ, చింతగూడ, బాలానగర్, షాద్ నగర్ పరిసర ప్రాంతాల్లోని ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న కార్మికులను లక్ష్యంగా చేసుకుని విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. పక్కా



షాద్‌నగర్‌లో స్వాధీనం చేస్తున్న గంజాయి ప్యాకెట్లు

సమాచారంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రంగారెడ్డి డివిజన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం 24 ఫిబ్రవరి సాయంత్రం దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా ఆత్మ మహతోను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 1.7 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకుంది. ఈ అక్రమ వ్యాపారంలో సహకరిస్తున్న బీహార్‌కు చెందిన సుశీల్ కుమార్, ప్రేమ్ రామ్‌లను కూడా అధికారులు అరెస్టు చేశారు. అనంతరం ముగ్గురిని షాద్ నగర్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించగా, కోర్టు ఆదేశాల మేరకు 25 ఫిబ్రవరి న రిమాండ్‌కు తరలించారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎ. బాలరాజు, ఎస్సై కె. వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులకు చిక్కిన గంజాయి బ్యాచ్

**పరిగిలో..**

వికారాబాద్ జిల్లా, పరిగి పట్టణ పరిధిలో కిలో గంజాయిని తరలిస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ నీరజాదేవి తెలిపారు. పరిగి శివారులోని ఓ స్టీల్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న బీహాకు చెందిన కార్మికులు నితీష్ రజాక్, సూరజ్ కుమార్‌లు గతవారం బీహార్ నుండి వచ్చేటప్పుడు వెంట ఒక కిలో గంజాయి ప్యాకెట్‌ను తెచ్చుకున్నారని, ఫ్యాక్టరీ బయట వాహనాలు మారుతుండగా నమ్మదగిన సమాచారంతో ఎక్సైజ్ ఎస్ఐ దయాసాగర్ బృందంతో బుధవారం నిందితులను పట్టుకున్నట్లు సిఐ తెలిపారు. గంజాయిని స్వాధీనం చేసుకుని, నిందితులను రిమాండ్‌కు తరలించామని అధికారులు తెలిపారు.



మరియాపూర్‌లో సాగుచేసిన కుసుమ పంటను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్, శాస్త్రవేత్తలు

## 2.26 లక్షల ఎకరాల్లో కుసుమ సాగు

**రైతుల అనుభవానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించండి**

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్**

**పూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయాన్ని చేస్తే అధిక లాభాలువచ్చే అవకాశం ఉందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ పేర్కొన్నారు. కుసుమ పంటపై క్షేత్రదినోత్సవం సందర్భంగా భారతీయ నూనెగింజల పరిశోధన సంస్థ రాజేంద్రనగర్ వారి అధ్వర్యంలో పూడూరు మండలం పరిధిలోని గట్టుపల్లి అనుబంధ గ్రామం మరియాపూర్‌లో సాగుచేసిన కుసుమపంటను బుధవారం సందర్శించి శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో అధికశాతం మంది రైతులు పత్తి పంటను సాగుచేసేవారని గుర్తుచేశారు. పంట మార్పిడితోపాటు నూనెగింజల ప్రాధాన్యతను బట్టి కుసుమ పంటను సాగుచేయడంవల్ల అధికదిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలో 2లక్షల26వేల ఎకరాల్లో రైతులు కుసుమ పంటను పండిస్తున్నారని, రాష్ట్రంలో రెండవస్థానంలో ఉందని వివరించారు. రైతుల అవసరాలను బట్టి రుణాలు వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతులకు పుస్తకాలు చదివితే వచ్చే విజ్ఞానం కన్నా వ్యవసాయాభివృద్ధి కోసం ఆలోచించి ఆచరించి సాధించితే వచ్చే ఫలితాలే మిన్న అని కొనియాడారు. జిల్లా వ్యవసాయాధికారి రాజరత్నం మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు యూరియా కొరతలేదని వివరించారు. ఎరువులు పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేకమైన యాప్‌ను ఏర్పాటు చేసిందని, ఈ యాప్‌లో తనుసాగుచేసిన పంటను నమోదు చేసుకొని అవసరమైన ఎరువులను తీసుకోవాలని సూచించారు. ఈ సీజన్‌నుండి గ్రామాల్లో చదువున్న యువతను వాలంటీర్లుగా నియమించి వారిద్వారా రైతులు సాగుచేసిన పంటల నమోదుతోపాటు ఫోటోలను సైతం సేకరించడం జరుగుతుందని వివరించారు.

భారతీయ నూనెగింజల పరిశోధన సంస్థ డైరెక్టర్ ఆర్‌కే మాథ్యూర్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన కుసుమ విత్తన్నాన్ని ఎంపిక చెసుకొని సాగుచేయాలని, తాము పండించిన పంటద్వారా తీసిన నూనెను విక్రయించేందుకు రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసుకోవడం వల్ల అధికలాభాలు వస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మా చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బొల్లి పద్మరాజు, తహశీల్దారు విజయకుమార్, శాస్త్రవేత్తలు డా.జవహార్, డా.జి సురేష్, ఆర్‌డి ప్రసాద్, సతీష్, ఎఓ ప్రభాకర్, రైతులు శ్రీనివాస్, మధుసూధన్‌రెడ్డి, పలువురు ఎఇఓలు తదితరులు పాల్గొన్నారు.

**రూ.5 కోట్లు విలువ చేసే**

## పార్కు స్థలం కబ్జాకు చెక్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాల్సిన స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వ్యవహారంపై షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి చర్యలకు ఉపక్రమించారు. ఈ వ్యవహారంపై వెంచర్ జంతర్ మంతర్ శీర్షికతో వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన కమిషనర్ బుధవారం ఫరుక్ నగర్‌లో ఉన్న పాతకాలంనాటి వెంకటేశ్వర వెంచర్‌లోని ప్రభుత్వ పార్కు స్థల ప్రదేశానికి వెళ్లారు. వెంకటేశ్వర వెంచర్‌లో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసిన వారి వద్ద నుండి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. దాదాపు 5 కోట్ల రూపాయల విలువైన ఎకరంపైగా స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నించారు. సర్వేనెంబర్ 28లో దాదాపు 23 సంవత్సరాలు క్రితం సుమారు 21 ఎకరాల 20 గుంటల విస్తీర్ణంలో వెంకటేశ్వర వెంచర్ పేరుతో గ్రామపంచాయతీ లేఔట్ చేశారు. అప్పట్లో ఇద్దరు ఇళ్ల స్థలాలను కొనుగోలు చేశారు. దీనికి సంబంధించి ఈ స్థలంలో కొనుగోలుదారులు పార్కు స్థలాన్ని చూపించి వాటిని విక్రయించారు. దాదాపు చాలా ఏళ్ల తర్వాత ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయలేదన్న సాకుతో ఈ స్థలంపై కొందరు అక్రమార్కులు కన్ను వేశారు. భూమిని చదును చేసి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో ప్లాట్ల కొనుగోలుదారులు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో బుధవారం

**వార్త కథనానికి స్పందించిన కమిషనర్**

**క్రయవిక్రయాలు జరిపితే చర్యలు తీసుకుంటామని ప్రకటన**

**హెచ్చరిక బోర్డు ఏర్పాటుతో కబ్జాదాలకు ఆటకట్**




మున్సిపల్ అధికారులు ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డు

కమిషనర్ ఆ స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించారు. ఎవరైనా కొన్నా.. అమ్మినా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## పిహెచ్‌సిని 30 పడకలకు అప్‌గ్రేడ్ చేయండి

**మంత్రి రాజనర్సింహకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వినతి**



రాజనర్సింహకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రంగారెడ్డి జిల్లా అర్బన్, ఫిబ్రవరి25,ప్రభాతవార్త :** శంషాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని మంత్రిని కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామో దర రాజనర్సింహతో భేటి అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. అనంతరం శంషాబాద్ డివిజన్ పరిధిలోని ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మిగతా 2లో



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

## రుణ లక్ష్యాలను అధిగమించాలి

**బ్యాంకు అధికారుల సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్**

**వికారాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** బ్యాంకులకు నిర్దేశించిన రుణ లక్ష్యాల ను అధిగమించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు బ్యాంకర్ల జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలకు ప్రాధాన్యత కల్పిస్తూ బ్యాంకర్లు ముందుకు సాగాలన్నారు. గ్రామాల్లో నిరుపేద కుటుంబాలు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఆర్థిక ఎదుగుదలకు గా ను సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన బ్యాంకర్లకు సూచించారు. సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లక్ష్మి శ్రావ్య, నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ హర్ష రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ కచ్చితంగా ఇస్తాం

**ఇందిరమ్మ ఇళ్లపై మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష హామీ**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** నిరుపేదల స్వంతింటి కల నెరవేర్చటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరుపేదలకు వరం అని అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంతం శిరీషకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని లాల్ గడిమలక్‌పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి కావటంతో ప్రారంభించి లబ్దిదారులు మ్యాకల మాధవి మహేశ్‌లతో కలిసి గృహప్రవేశం చేయించారు. దీనిలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్‌గౌడ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, మేడ్చల్ ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణు గోపాల్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం అర్హులైన నిరుపేదలు ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారికి దశల వారీగ కాంగ్రెస్ ప్రభు త్వం ఇవ్వటం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్, మున్సిపల్ కౌన్సిలర్లు తలారి మౌనికబాబు, జశ్వంత్‌రెడ్డి, ఎఎంసి డైరక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచు ఎల మల్లేశ్, మాజీ ఎంపిటిసి ఎస్.అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షులు చాట్లపల్లి నర్సింగ్‌రావు, యూత్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంటం రాము, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీ సర్పంచు కంతం కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు నవీన్‌రెడ్డి, యాదగిరి, అర్జున్‌గౌడ్, దినేష్, అర్జున్, జ్యోతి, మల్లేశ్, సాయికుమార్, కృష్ణగౌడ్, నర్సింగ్‌రావుగౌడ్, శ్రీనివాస్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



లాల్‌గడిమలక్‌పేట్‌లో ఇందిరమ్మ లబ్ధిదారులతో గృహప్రవేశం చేయించిన అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష కృష్ణారెడ్డి. ఫొటోలో మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి తదితరులు



ప్రస్తుతం ఉన్న గ్రామ పంచాయతీ భవనం

## అంతా మీ ఇష్టమేనా?

**అభివృద్ధి పనుల నిర్వహణకు బోర్డు తీర్మానంతో పనిలేదా!**

**రెండేళ్ల క్రితమే రూ.13 లక్షలతో పంచాయతీ భవనం నిర్మాణం**

**ఇప్పుడు రూ.20 లక్షలతో మరో భవనం అవసరమా?**

**జనగాం పంచాయతీ పాలకవర్గ సభ్యుల ధ్వజం**

**పెద్దేముల్, పిబ్రవరి 25, ప్రభాతవార్త:** పాలకులు ప్రజాధనాన్ని అవసరమయ్యే వాటికి ఉపయోగించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తు దుర్వినియోగం చేస్తున్నారని జనగాం వార్డు మెంబర్లు మధుసుధన్‌రెడ్డి, చెక్కల నర్సిములు, కే.మల్లేశం, ఎస్.మల్లేశం, శివకుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా బుధవారం పెద్దేముల్ మండలం జనగాం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సుమారు రూ. 13 లక్షల వ్యయంతో 2023లో గ్రామ పంచాయతీ భవనాన్ని అప్పటి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. జీపి భవనం ప్రారంభమై మూడు సంవత్సరాలు మాత్రమే అయిన మరో నూతన జీపి భవనం పనులను ఎందుకు ప్రారంభించారని ఆరోపిస్తున్నారు. గ్రామంలో మూడు అంగన్‌వాడీలకు గాను ఒక అంగన్‌వాడి ద్వాక్ర భవనంలో కొనసాగగా, మరో రెండు అంగన్‌వాడీలు అద్దె భవనంలో కొనసాగుతున్నాయని అన్నారు. లేని అంగన్‌వాడీ భవనాలు నిర్మించకుండా, గ్రామపంచాయతీ భవనం ఉండగా, మిగతా 2లో



నూతన భవనం పనులను ప్రారంభించిన దృశ్యం



గోశాలకు పశుగ్రాసం అందజేస్తున్న దృశ్యం

## గోశాలకు పశుగ్రాసం వితరణ

**షాద్‌నగర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ఫరూక్ నగర్ మండలం సోలీపూర్ గ్రామ శివారులోని చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి గోశాలకు కమ్మ సమైక్య వేదిక ఉపాధ్యక్షులు మదమంచి ఆనందరావు పదివేల రూపాయల విలువచేసే పశుగ్రాసం (కుట్టి) వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్మ సమైక్య వేదిక అధ్యక్షులు మన్నవ సాంబశివరావు, ఉపాధ్యక్షులు మదమంచి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి మాకినేని వెంకటనారాయణ, సలహాదారులు కాటూరి సీతారామారావు, పేరం అనిల్ కుమార్, సింగపాగ లక్ష్మయ్య పాల్గొన్నారు.

## నిరుపేద ఆడబిడ్డలకు కళ్యాణ కానుక

**తలకొండపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త:** ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం బుధవారం నాడు రాంపూర్ గ్రామంలో దుర్గాపురం లలిత చెన్నయ్య కూతురు నికిత వివాహ ఖర్చులకు సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవులు రూ.పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. నూతన జంటను ఆశీర్వదించారు. గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డలకు ఇక ముందు కూడా ఇదే విధంగా ఆర్థిక సాయం అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు, వార్డు సభ్యులు కటికల మధు, మాజీ ప్రజా ప్రతినిధులు దుర్గపురం మణెమ్మ యాదయ్య, కటికల యాదయ్య మోహన్ రెడ్డి, సప్పిడి జానయ్య, స్వామి గౌడ్, మహేష్, వెంకటయ్య ,యాదయ్య, సిల్కం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పెళ్లికూతురుకు రూ.10 వేలు అందజేస్తున్న సర్పంచ్ నిర్మల



లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి

## అర్హులకే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

- పక్షపాతం లేకుండా పంపిణీ

**కొత్తూరు, ఫిబ్రవరి25,ప్రభాతవార్త :** కట్టుబాటుకులం, మతంతో సంబంధం లేదు. పార్టీల ప్రస్తావన అసలే లేదు. పక్షపాతం లేకుండా.. నిజమైన పేదలే ప్రామాణికంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం కొత్తూరు, నందిగామ మండలాలకు చెందిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కొత్తూరులో 60, నందిగామలో 120 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఫ్లాట్లు ఉండగా గతంలో కొంతమందిని ఎంపిక చేశారు. నాడు గుర్తించిన వారికే నేడు పట్టాలు పంపిణీ చేశారు. మిగిలిన ఫ్లాట్ల పంపిణీకి అధికారుల సర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో కొత్తూరు ఈశాన్యంలో ఉండటం చేత మంచి కార్యక్రమం కోసం మొదట ఇక్కడ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఎమ్మెల్యే వివరించారు. వారంలో షాద్నగర్ పట్టణంలోనూ పంపిణీకి ఏర్పాట్లు జరుగుతున్నట్లు చెప్పారు. పేరుకు గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలు నిర్మించినా బిల్లుల చెల్లింపు లేక ప్రక్రియ ముందుకు సాగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే వచ్చిన నిధులను బిల్లుల్ల చెల్లింపులకే సరిపోయాయని ఎమ్మెల్యే వివరించారు. త్వరితగతిన నీళ్ల లేక లబ్ధిదారులను గుర్తించి సముదాయాలను అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో గద్దర్ విగ్రహానికి ఏర్పాట్లు

**ఆమనగల్లు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** దివంగత కవి, విప్లవకారుడు, ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహాన్ని ఆయన అభిమానులు కల్వకుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నారు. మార్చి 8న గద్దర్ కూతురు వెన్నెల సమక్షంలో విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా జరిపించేందుకు అభిమానులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు బుధవారం ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రచార వాల్ పోస్టర్‌ను ఆవి



వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న గద్దర్ అభిమానులు

ష్కరించారు. పట్టణంలోని రాజీవ్‌చౌరస్తాలో విగ్రహా నిర్మాణ కమిటి అధ్యక్షులు లక్ష్మణశర్మ ఆధ్వర్యంలో ప్రచార వాల్ పోస్టర్‌ను విడుదల చేయగా, స్థానిక కౌన్సిలర్ పాపిశెట్టి రాము ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్‌ను అవిష్కరించారు. ఈసందర్భంగా పలువురులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో గద్దర్ సేవలు ప్రసంశనీయమని కొనియాడారు. గద్దర్ రచించిన పాటలు, గాత్రంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోశారన్నారు. కల్వకుర్తి పట్టణంలో మార్చి 8న జరిగే గద్దర్ విగ్రహావిష్కరణకు అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లెల నర్సింహ్మా, రజితక్క, బిక్షపతి, బొజ్జన్న, జక్క గోపాల్, సాత్రి నర్సింహ్మా, శేఖర్, దుబ్బ సుధాకర్, కానుగుల వెంకటయ్య, పూసలి పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వేణుగోపాలస్వామి కల్యాణోత్సవం

**తలకొండపల్లి ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో శ్రీ కల్కిదోనా గోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా సర్పంచ్ మాకు వీరేశలింగం రమాదేవి దంపతులు, ఆలయ పూజారి సిద్ధాంతి కృష్ణమూర్తి మాధవి శర్మ దంపతులు పాల్గొని కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తిలకించారు. అనంతరం భక్తులకు బిక్కండ్ల శ్యాంసుందర్ నేతృత్వంలో అన్నదానం నిర్వహించారు. 26న గరుడ వాహనం, 27న పూలరతం (చిన్న రథం) 28న భజన పోటీలు చుక్కాపూర్ ఖానాపూర్ గ్రామాల భక్త మండల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. మార్చి 1న రాత్రి తెప్పోత్సవం, గజవాహనం 2న చక్రతీర్థం అపబృత స్నానం నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలను



పురస్కరించుకుని ఉదయం 10 గంటలకు ఎద్దులతో బండ లాగుడు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయనున్నారు. కళ్యాణోత్సవంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ లావణ్య శ్రీనివాస్, మాజీ, ప్రజా ప్రతినిధులు పడమటి తండా సర్పంచ్ శంకర్ నాయక్, ఆనంద్, యాదయ్య, స్వప్న భాస్కర్ రెడ్డి, జంగారెడ్డి,



వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవంలో పాలొన్న సర్పంచ్ దంపతులు

వార్డు సభ్యులు రాకేష్ శ్రీధర్ రెడ్డి, చంద్రకుమార్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ తిరుమణి యాదయ్య గౌడ్, తోపాటు గ్రామాల భక్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి లక్ష్మీనరసింహా స్వామి జాతర

**మోమిన్‌పేట్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్‌చాల్ గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహా స్వామి జాతర మహోత్సవ కార్యక్రమాలు ఈనెల 26న ప్రారంభం కానున్నాయని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రంలో అద్భుత గుహాలయం,గా.. అధ్యాత్మిక నిలయంగా.. రాష్ట్రంలోనే రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి గాంచిన ఈ ఆలయ ప్రాంగణంలో ఆంజనేయ స్వామి, మల్లికార్జున స్వామి, గుహాలో వెంకటేశ్వర స్వామి, కొండపైన బద్రినాథ్ జ్యోతిర్లింగాలు ఉన్నాయి. గురువారం ఉదయం 8 గంటలకు ధ్వజారోహణం, సాయంత్రం బోనాలు, రాత్రి పల్లకిసేవ, మొరంగపల్లి గ్రామ భక్త భృందంచే భజనలు. 27న రాత్రి ప్రత్యేక కీర్తనలు, భజనలు, చిన్నారులచే నృత్యప్రదర్శన, రథోత్సవం 28న ఉదయం 11:35 గంటలకు స్వామివారి కళ్యాణం ఉంటుందని నిర్వాహకులు వివరించారు. భక్తుల సౌకర్యార్ధం అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ సర్కారు ధ్యేయం

-ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకొండి



ఎదులాబాద్‌లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్న మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్ తదితరులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఇళ్లు లేని ఇరుల్లైన నిరుపేదలందరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ అన్నారు. ఎంఎంసి ఉప్పల్ జోన్ ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ పాత గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. గృహనిర్మాణశాఖ ఏఈ అమ్మాజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఘట్‌కేసర్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యుల చేతుల మీదుగా లబ్దిదారులకు ఇళ్ల పత్రాలను పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్‌కు అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇళ్ల నిర్మాణం చేపడుతున్న లబ్దిదారులకు నిర్ణిత నిర్మాణ పనుల సమయంలో 4 విడతలుగా రూ.5 లక్షలు ఖాతాలో జమచేస్తారని అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, కీసరగుట్ట డైరక్టర్ సామల అమరేందర్, మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.ఇక్బాల్, మాజీ ఉపసర్పంచులు ఆకిటి సుధాకర్‌రెడ్డి, వేముల పరమేశగౌడ్, సహకార సంఘం మాజీ డైరక్టర్లు కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, గాయరు విశ్వనాథం, మాజీ వార్డుసభ్యులు పైళ్ల లతరెడ్డి, కంచర్ల వెంకట్‌రెడ్డి, బింగి సురేశ్‌గౌడ్, డొంకెన శంకర్‌గౌడ్, బింగి యుగంధర్‌గౌడ్, నానావత్ సురేశ్‌నాయక్, యేర్పుల వెంకటేశ్, నాయకులు మెట్టు నర్సింహ్మా, కవాడి మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని 30 పడకలకు అప్‌గ్రేడ్ చేయండి

(మొదటి పేజీ తరువాయి)

30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం సమర్పించారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం మరియు పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మంత్రికి దృష్టికి తీసుకెళ్లారు.

ప్రస్తుతం ఉన్న పిహెచ్‌సి పరిమిత సదుపాయాలతో ఉన్నందున, స్థానిక ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీనిని మారుస్తే పేద ప్రజలకు మెరుగైన వైద్యం చేరువవుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. ఈ ప్రతిపాదనను పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన నిధులు మంజూరు చేసేందుకు మరియు ఆసుపత్రి స్థాయిని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## ప్రథమశ్రేణి సాధిస్తే రూ.21వేలు ఇస్తా

### ఇంటర్ విద్యార్థులకు కాంగ్రెస్ యువ నేత కేకే కృష్ణ ప్రోత్సాహం



**షాద్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్లో అసెంబ్లీ పరిధిలో ప్రథమశ్రేణిలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థికి రూ. 21వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.15 వేలు నగదు పురస్కారాలు అందించనున్నట్లు కాంగ్రెస్ యువ నాయకుడు కేకే కృష్ణ వెల్లడించారు. ఫలితాలు వెల్లడైన వెంటనే ప్రభు త్వ పాఠశాల విద్యార్థులకు ఈ నగదు పురస్కారాలను అందజేస్తానని వివరించారు. గతంలో బస్టాండ్ నిర్మాణంతో పాటు, పాఠశాలలకు స్పీకర్లు, విద్యార్థులకు నోటు బుక్కులు, పుస్తకాలు, బ్యాగులు, ఇతరత్రా నిరుపేదలకు ఆపదలో పలు సేవా కార్యమాలు నిర్వహించారు.

## తప్పుడు పనులను అడ్డుకుంటే కేసులా

**కాంగ్రెస్ నేతలపై బిఆర్ఎస్ ఫైర్**

**తాండూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల్లో నిబంధనలకు పాతర వేసిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని అడ్డుకునేందుకు వెళ్లిన తమపై కేసులు నమోదు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ స్పష్టం చేసింది.

ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించని ఎమ్మెల్యేను అడ్డుకోవడం తమ తప్పిదం కాదని అన్నారు. పోలీసులు అతిగా వ్యవహరించడం శోచనీయమని, ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలు మనోహర్‌రెడ్డి జపం చేయడం తప్ప చేసేదేమీ లేదని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజూగౌడ్, మాజీ కౌన్సిలర్లు పీ.నర్సింహులు, నరేందర్‌గౌడ్ మండిపడ్డారు. బుధవారం పార్టీ ఆఫీసులో నిర్వహించిన మీడియా సమావేశంలో రాజూగౌడ్ కాంగ్రెస్ నేతల తీరును ఎండగట్టారు. ఎన్నికల నిబంధనల ప్రకారం కౌంటింగ్ హాలులోకి అనుమతి లేనిదే ఎవరూ పోకూడదని ఆయన గుర్తు చేశారు. కానీ కౌంటింగ్ రోజు ఎమ్మెల్యే సహా, ఆయన అనుచరులు పెద్ద ఎత్తున చొరబడటం అప్రజాస్వామికమని అన్నారు.

వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా పోలీసుల తోపులాట జరిగిందని తెలిపారు. దాన్ని దాడిగా అభివర్ణించి తమపై కేసులు పెట్టడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాగే వ్యవహరిస్తే 2029 ఎన్నికల్లో మనోహర్‌రెడ్డికి డిపాజిట్లు కూడా దక్కవని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ముస్లీములకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ఓ మైనార్టీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిపై బురదజల్లే యత్నం చేయడం విడ్డూరమని అన్నారు. రోహిత్‌రెడ్డి మనసున్న మనిషి అని, తాండూరు ప్రాంత ప్రజలకు ఎంతగానో సేవలు అందించారని కొనియాడారు. పేదవర్గాలకు ఆసుపత్రి ఖర్చుల, కాలేజీ ఫీజులను భరించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తాండూరు నియోజకవర్గానికి రూ.వందల కోట్లు తెచ్చి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. రోహిత్‌రెడ్డి తాతముత్తాతలు తాండూరు గడ్డపై పుట్టారని అన్నారు. ఇది రోహిత్‌రెడ్డి గడ్డ అంటూ స్పష్టం చేశారు.

చెన్నారెడ్డి, మాణిక్‌రావు, మహేందర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి నాన్‌లోకల్ లీడర్లని మండిపడ్డారు. మనోహర్‌రెడ్డి పిల్లలు ఇక్కడ చదివినంత మాత్రాన స్థానికులు కాలేరని వ్యాఖ్యానించారు. పరిగి నుంచి వచ్చి ఇక్కడ డబ్బులు జల్లి గెలిచిన ఎమ్మెల్యే స్థానికులపై కేసులు పెట్టడం సిగ్గు చేటని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో దీనికి దీటైన సమాధానం చెబుతామని హెచ్చరించారు. తాండూరు ప్రజలు ఇది గమనించి పరాయి వ్యక్తులకు బుద్ధి చెప్పి స్థానికుల నాయకులకే పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. రోహిత్‌రెడ్డి ఇంటిపై పోలీసులు దాడి చేసి అరెస్టు చేయాలని యత్నించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం పోలీసులకు తగదని రాజూగౌడ్ హితవు పలికారు.



చెక్కును అందజేస్తున్న జాయింట్ వీల్, స్టాల్స్ నిర్వహకులు

## పాఠశాలకు రూ 1.5 లక్ష అందజేత

**మేడ్చల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని దాక్షాయిని రామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జాయింట్ వీల్, స్టాల్స్ ఏర్పాటు చేసుకునేందుకు గాను నిర్వహకులు పాఠశాలకు కూ 1.5 లక్షను అందజేశారు. పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ షెడ్ ఏర్పాటు చేయడానికి గాను ఏఏపీసీ చైర్మన్‌నజాకీర్ ఉన్నీసాకు ఆ సొమ్మును చెక్కు రూపంలో ఇచ్చారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేస్తున్న జాయింట్ వీల్, స్టాల్స్‌ను వారం రోజుల పాటు నిర్వహించుకునేందుకు పెద్దల సమక్ష్యంలో ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామన్నగారి శ్రీనివాస్ గౌడ్, సంతోష్ గౌడ్, మహేష్ కుమార్, సాయి ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, రంజిత్, రాకేష్, యూసుఫ్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ శ్రీనివాస్‌గౌడ్

## పంట దెబ్బతినకుండా సస్యరక్షణ చేసుకోండి

**ఆమనగల్లు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** వేరుసెనగ పంటపై సస్యరక్షణ చర్యలపై వ్యవసాయా ధికారులు బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని రైతు వేదిక కేంద్రంలో జరిగిన అవగాహన శిక్షణకు ఏఓ శ్రీనివాస్‌గౌడ్ హాజరై చీడపీడలు ఆశించకుండా నివారించే చర్యలపై అవగాహన కల్పించారు. మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లి, ముర్తూజపల్లి, మంగళపల్లి గ్రామాల రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఓ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మరో 10-15 రోజులలో వేరుసెనగ పంట చేతికొస్తున్న తరుణంలో చీడపీడ పురుగుల బాధలేకుండా సస్యరక్షణ చర్యలను చేపట్టాలని ఆయన సూచించారు. అందుకు వ్యవసాయాధికారులు సూచించిన పద్ధతులను పాటించాలని తెలిపారు. సస్యరక్షణ చర్యలతో పంట అధిక దిగుబడి పొందడమే కాకుండా నాణ్యవంతంగా రాబట్టవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ బాలకృష్ణ, రైతులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్ ఎర్రవోలు మహేశ్

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

**ఆమనగల్లు, ఫిబ్రవరి25, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 9వవార్డులో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఆవార్డు కౌన్సిలర్ ఎర్రవోలు మహేశ్ చైర్మన్‌ను కోరారు. పలు వీధులలో సీసీరోడ్లు, అండర్ డ్రైనేజీ వ్యవస్థలు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరాధరణకు గురైన వార్డును అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రత్యేక ప్రాధాన్యత నివ్వాలని మహేశ్ కోరారు. బుధవారం ఆమనగల్లు మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం సందర్భంగా కౌన్సిలర్ ఎర్రవోలు మహేశ్ చైర్మన్ పత్యనాయక్, వైస్ చైర్మన్ గీత ఆచారి, కమిషనర్ శంకర్‌నాయక్‌లకు వినతిపత్రం అందజేశారు. 10 ప్రాంతాలను సూచిస్తూ సీసీరోడ్లు, అండర్ డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. 9వ వార్డులోని పలు సమస్యలను కౌన్సిలర్ మహేశ్ సభ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.



## అంగన్వాడి భవనానికి శంకుస్థాపన

**తలకొండపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా మహిళా సమాఖ్య భవనం, అంగన్వాడి భావన నిర్మాణానికి బుధవారం నాడు గ్రామ సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ శంకుస్థాపన చేశారు. తలకొండపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవనం, అంగన్వాడి సెంటర్ భవనాలు లేకపోవడంతో అనేక ఇబ్బందుల గురయ్యేవారని వారి అవసర నిమిత్తం భవనాలు త్వరితగతిన న పూర్తిచేసి వారికి సౌకర్యం కల్పించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్, గ్రామ కార్యదర్శి సత్యం, సభ్యులు వెంకటేష్,జంగయ్య, కుమార్, లక్ష్మీ మ్రకాంత్, రవి, డిప్ల నాయక్ తో పాటు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలో సామూహిక అక్షరాభ్యాసం

**తలకొండపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ఆమనగల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లో తలకొండపల్లి మండల పరిధిలో వెల్జాల్ సెక్టార్లో నీ అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం నడుక్షరబ్యాసం నిర్వహించారు. సూపర్వైజర్ తిరుమల ఆధ్వర్యంలో వెల్జాల్లోని మూడు అంగన్వాడి కేంద్రలలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ తిరుమల మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం, ఇతర కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 3, నుండి 6 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు ఆధార్ కార్డు తీయించుకోవాలనిసూచించారు. అంతరం చిన్నారులకు అక్షరాలు ది ద్దిపించారు. ఈ కార్యక్రమంలో, సుప్రవైజర్ తిరుమల, గ్రామ సర్పంచ్ వి రాములమ్మ, ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి మ్మ, వార్డు సభ్యులు ఎండి సుభాన్, నాయకులు వారణాసి వెంకటేష్ ఏఎన్ఎం సువర్ణ,అంగన్వాడీ టీచర్, నస్రీన్ బేగం, ఆయా లక్ష్మమ్మ, ఆశా వర్కర్ సరస్వతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వారంలో వేతనాలు ఇవ్వకుంటే సమ్మె నోటీస్

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందికి మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బకాయి వేతనాలను వారం రోజుల్లోగా చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతామని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గ్యార పాండు హెచ్చరించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఆర్‌ఓకు అందజేశారు.ఈ సందర్భంగా గ్యార పాండు మాట్లాడుతూ.. పంచాయతీ సిబ్బందిని 2వ పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలని అదేవిధంగా జీఓ నెం.51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించి.. అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు కల్పించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించి, సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లను చేర్చి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్తగా వచ్చిన సర్పంచులు కార్మికులను తొలగిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని, దహన సంస్కారాల ఖర్చును రూ.20 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నేతలు పోచమోని కృష్ణ, శ్రీనివాస్, పెంటయ్య, దేవదాసు, జ్యోతి, జగన్, శేఖర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతా మీ ఇష్టమేనా?

(మొదటి పేజీ తరువాయి)

మరో భవనం నిర్మించడంలో అంతర్యమేమిటోనని ప్రశ్నిస్తున్నారు. తమకు సమాచారం లేకుండా ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 20 లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయతీ భవనం పనులను ప్రారంభించారని ఆందోళన వ్యక్తంచేశారు. గ్రామంలో రోడ్లు, మురుగు కాలువల సమస్య ప్రధానంగా ఉన్నా, వాటిని పట్టించుకోకుండా నూతన జీపి భవనం నిర్మిస్తుండడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినట్లేనని ఆరోపించారు. తాము ఐదుగురు వార్డుమెంబర్లు ఉన్న తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే గ్రామ సర్పంచ్, పంచాయతీరాజ్ ఏఈ పనులను కొనసాగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. నూతన గ్రామ పంచాయతీ భవనం కాకుండా అంగన్‌వాడి లేదా డ్వాక్ర భవనం నిర్మించేలా చూడాలని డిమాండ్ చేశారు.

**గ్రామ అభివృద్ధిని అడ్డుకోవడం సమంజసం కాదు**

**: సర్పంచ్ సంజమొల్ల అరుణ**

గ్రామంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక వాటిని కొందరు అడ్డుకుంటున్నారని సర్పంచ్ సంజమొల్ల అరుణ అన్నారు. గ్రామానికి నూతన జీపి భవనం నిర్మించుకోవడం కోసం ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ. 20 లక్షల నిధులు మంజూరు అయ్యాయని, అట్టి డబ్బులను వాపసు చేయకుండా గ్రామ అభివృద్ధిలో భాగంగా నూతన భవన పనులను ప్రారంభించామని అన్నారు. గ్రామ పంచాయతీ తీర్మాణం చేసిన తరువాత



మాట్లాడుతున్న వార్డు మెంబర్లు

ఒక భవనాన్ని అంగన్‌వాడి లేదా డ్వాక్ర భవనం కోసం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న తమపై ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

పంచాయతీ రాజ్ ఏఈ వినోద్ వివరణ: తీర్మాణం లేకుండానే జీపి భవన పనులను ఎందుకు ప్రారంభించారని వివరణ అడుగగా, మార్చి లోగా నూతన జీపి పనులను పూర్తి చేయాలని ఆదేశాలు ఉండటంతో పనలను ప్రారంభించామని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ తీర్మాణం తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

**పంచాయతీ కార్యదర్శి నర్సింహరెడ్డి వివరణ :** నూతన జీపి భవన పనులను తీర్మాణం ఉందా అని అడుగగా ఎటువంటి తీర్మాణం లేదని వివరణ ఇచ్చారు.

# విద్యార్థుల ప్రతిభకు పిఎం శ్రీ పథకం దోహదం

**-పిఎం శ్రీ పాఠశాల అభివృద్ధిపై అధికారుల సంతృప్తి**



పాఠశాలను సందర్శిస్తున్న కేంద్ర బృందం

**కొత్తూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** కొత్తూరు పిఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం పిఎం శ్రీ పథకం అమలుపై సమగ్రతనిఖీ చేపట్టేందుకు కేంద్ర బృందం బుధవారం సంద ర్శించింది. భారత ప్రభుత్వానికి చెందిన పిఎం శ్రీ పాఠశాల నోడల్ అధికారి శివ రతన్ (ఐటీఎస్), యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ హోదాలో పాఠశాలను సందర్శించినట్లు ప్రధానోపాధ్యాయులు కే. అంగూర్ నాయక్ తెలిపారు. సందర్శన సందర్భంగా పిఎం శ్రీ పథకం కింద అమలు చేస్తున్న కార్యక్రమాలను కేంద్ర బృందం సమీక్షి ంచింది. ముఖ్యంగా అటల్ ల్యాబ్, ఐసిటి ల్యాబ్, స్టెమ్ ల్యాబ్, ఏఆర్‌వీఆర్ సదుపాయాలు, లైబ్రరీ, మ్యూజిక్ మరియు కరాటే తరగతులు, ఐఎఫ్‌పీ కలిగిన స్మార్ట్ క్లాస్‌రూమ్‌లను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన అధికారి, పాఠ శాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు వారి విద్యాభివృద్ధికి ఎలా దోహదపడుతున్నాయో అడిగి తెలుసు కున్నారు. దీనికి విద్యార్థులు ఉత్సాహంగా స్పందిస్తూ, ఈ సదు పాయాలు తమ సృజనాత్మకత, డిజిటల్ నైపుణ్యాలు, విజ్ఞానదృక్పథం మెరుగుపడటానికి దోహదపడుతున్నాయని తెలి పారు. ఈ తనిఖీ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్ నాగమణి, ఏఎంఓ జయచంద్ర రెడ్డి, లైజన్ ఆఫీసర్ నెల్సన్, ఆర్డీవో ఎన్.ఆర్. సరిత, ఎంపీడీవో అరుంధతి, ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, ఎంఈఓ

# ప్రజా ప్రభుత్వానికే .. ప్రజల ఆశీర్వాదం..

**తండాలలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శంకర్**



ధన్సింగ్ తండాలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే తదితరులు.

**నందిగామ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ప్రజల ఆశీర్వాదం పూర్తిగా ప్రజా ప్రభుత్వానికే ఉందని, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల తీర్పే అందుకు నిదర్శనమని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా భావించి ముందుకు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం నందిగామ మండలంలోని బండ కుంటత్నాడ, దన్సింగ్ త్నాడ లలో ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల పక్షపాతమని అన్నారు. గడచిన పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ఇండ్లు ఇచ్చిన పాపాన ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి నాణ్యత లేకుండా నిర్మించి గాలికి వదిలేసారని ధ్వజమెత్తారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషి చేస్తా మన్నారు. అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే శంకరన్న చొరవతో సొంతింటి కల నెరవేరినందుకు గిరిజన మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి ఎం శివశంకర్ గౌడ్, సర్పంచ్ లు కొమ్ము కృష్ణ, సిడితాండ సర్పంచ్ ముడావత్ గబ్రుచౌహాన్, ఉప సర్పంచ్ లు వెంకటేష్ గౌడ్, ముడావత్ రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ జటావత్ లక్ష్మణ్ రాజునాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, రెండు పంచాయతీల వార్డు సభ్యులు అగ్గి ప్రసాద్, అగ్గి మమత సురేష్, శివగళ్ళసురేష్, శివగళ్ల ప్రవీణ్, బొమ్మ గళ్ళ నర్సింలు, లింగం నాయక్, సిడితాండా వార్డు సభ్యులు జటావత్ రాజేష్, జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్, పాత్లావత్ బుజ్జి శంకర్ ,పాత్లావత్ శ్రీను, ముడావత్ శాంతి శ్రీనివాస్, మెగావత్ నాగేష్, మెగావత్ పత్తి నాయకులు తులసిరామ్, జటావత్ విజయ్, మెగావత్ రవీందర్, పంచాయతీ కార్యదర్శులు రవీందర్, నరేష్, జటావత్ ధనరాజ్, నవాబ్ పేట రవీందర్ గౌడ్ ,జింకల జంగయ్య యాదవ్, తోట మహేందర్, కల్వకోలు శేఖర్, తదితరులున్నారు.



ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

## వైభవంగా చుక్కపూర్‌లో వేణు గోపాల స్వామి కళ్యాణం

**తలకొండపల్లి ఫిబ్రవరి25,ప్రభాత వార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కపూర్ గ్రామపంచాయతీలోగల శ్రీ కల్కి, వేణు గోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్ లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిమార్గాన్ని ఆచరించాలని సూచించారు.ఈ కార్యక్రమములో ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, చుక్కాపూర్ సర్పంచ్ మాకం వీరేశలింగం, వార్డ్ మెంబర్లు మాజీ సర్పంచులు మాజీ వార్డ్ మెంబర్లు రైతు గ్రామ కమిటీ అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

## వేయి శుభములు కలుగు మీకు

**..ఇందిరమ్మ ఇళ్ళను ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే**

**,,ఆర్‌బిఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి**

**పెద్దేముల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** వేయి శుభములు కలుగు మీకు అంటు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి యజమానులకు ఆర్‌బిఎల్ సీఈఓబుయ్యని శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. పెద్దేముల్ మండల రుక్మాపూర్ గ్రామంలో తోపోజి లక్ష్మి, శేఖర్‌ల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి హజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలో



బుయ్యని శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ నైజమని అన్నారు. అభివృద్ధి, ప్రజాసంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నాడు, నేడు ఇందిరమ్మ ఇళ్ళను ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని, అటువంటి నూతన ఇంటిలో సిరిసంపదలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ అంజయ్య, వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, నాయకులు సాయిపూర్ పట్లోల్ల నర్సిములు,ఎస్,శ్రీనివాస్‌రెడ్డి, కోటపల్లి బందెన్న, తోపోజి చంద్రప్ప, ఉపసర్పంచ్ టి,బాలు, మాజీ సర్పంచ్ ఆర్,శ్రావన్,హర్షవర్ధన్‌రెడ్డి, మైపూస్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



తడి,పొడి చెత్త సేకరణ బుట్టలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ కీర్తి రామకృష్ణ.

## గడప గడపకు చెత్త బుట్టలను పంపిణీ చేసిన సర్పంచ్

**మోమిన్‌పేట్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషితో గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి కోల్కుంద గ్రామ సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కోల్కుంద గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గడప గడపకూ తడి,పొడి చెత్త సేకరణ బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కీర్తి రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి అమలు చేయడంతో పాటు గ్రామాభివృద్ధికి నిరంతర కృషితో ప్రతి సమస్యకి పరిష్కారం చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. గ్రామ పరిశుభ్రత పాటించడం కొరకు నేడు ప్రతి ఇంటికి తడి,పొడి చెత్త సేకరణ బుట్టలను పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు శంకర్, నాగమణి, రాజమణి, స్వరూప, ఖాసీం, గ్రామ పెద్దలు సంగమేశ్వర్, అబ్దుల్, గొల్ల కుమార్, షాబొద్దీన్, చోటామియా, పరుశరాం, జహంగీర్, ఏసప్ప, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శేరిగూడలో రక్తదాన శిబిరం

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25 ,ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న రోగుల ప్రాణాలను కాపా డేందుకు రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొద్దు కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేడు శేరిగూడ గ్రామంలోని బస్‌స్టాప్ సమీపంలో ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు హెల్త్ కేర్ హాస్పిటల్, బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రక్తం అనేది కృత్రిమంగా తయారు చేయలేనిదని, కేవలం రక్తదానం ద్వారానే ప్రాణాపాయస్థితిలో ఉన్న వారిని కాపాడగలమని పేర్కొన్నారు. యువత, గ్రామస్తులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని కోరారు.

## పోగొట్టుకున్న పర్సును తిరిగి బాధితుడికి అప్పగింత

**-పోలీసుల స్పందనకు వందనం**

**కేశంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** పోగొట్టుకున్న పర్సనల్ క్షణాలలో తిరిగి బాధితునికి అప్పగింత పోలీసుల పనితీరును ప్రశంసిస్తున్న ప్రజలు. కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామానికి చెందినవ్యక్తి తనపర్సును కేశంపేట బస్టాప్ ప్రాంతంలో పోగొట్టుకున్నాడు. ఈ విషయమై బాధితుడు కేశంపేట పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇవ్వగా, కేశంపేట పోలీస్ సిబ్బంది వెంటనే స్పందించి, గంటల వ్యవధిలోనే పర్సు ఆచూకీ కనుగొని బాధితుడికి అప్పగించడం జరిగింది.పోలీసుల సమర్థవంతమైన పనితీరుతో బాధితుడు పోగొట్టుకున్న తన పర్సును తిరిగి పొందడంతో ఆనందం వ్యక్తం చేశాడు. గంటల వ్యవధిలోనే బాధితుడు పోగొట్టుకున్న పర్సును కనుగొని బాధితుడికి అప్పగించినందుకు పోలీస్ సిబ్బంది పాండును సిఐ నరహరి ప్రత్యేకంగా అభినందించారు.ప్రజల సమస్యలపై కేశంపేట పోలీసులు చూపుతున్న తక్షణ స్పందన, బాధ్యతాయుతమైన విధానం ప్రశంసనీయమని స్థానికులు అభిప్రాయపడ్డారు.



బాధితుడికి పర్సు అందజేస్తున్న దృశ్యం



## తాటి చెట్టుపై నుండి పడి

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**కడ్తాల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** కడ్తాల్ మండలంలోని చరికొండ గ్రామానికి చెందిన గీత కార్మికుడు ముచ్చర్ల ముత్యాలు గౌడ్ తాటి చెట్టు పైకి ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. అతనిని వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రౌత్ పర్వతాలు అనే గీత కార్మికుడు కింద పడి కాలు మడమకు తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. వీరిద్దరూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది.

## ఓట్లు వరుస క్రమంలో సర్దుబాటు చేయండి!

**తహసిల్దార్ ఆజమల్లి**



**కొందుర్గు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఓటరు జాబితాలో ఒక కుటుంబంకు సంబంధించిన పేర్లన్నీ వరుస క్రమంలో ఒకే చోట సర్దుబాటు చేయాలని తహసిల్దార్ ఎండి అజం అల్లీ కోరారు.బుధవారం నాడు స్థానిక తహసిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బూత్ లెవెల్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఒకే కుటుంబానికి సంబంధించిన పేర్లు ఒకరిది ఒకచోట. మరొకరిది మరో వరసలో ఉన్న వాటిని గుర్తించి ఒక కుటుంబానికి సంబంధించిన వారి పేర్లను వరుస క్రమంలో ఒకే చోటకు సర్దుబాటు చేయాలని ఆయన బూతు లెవల్ అధికారులను ఆదేశించారు. బి.ఎల్.వో లు విధిగా ఓటర్ లిస్టు తీసుకుని ఇంటింటికి వెళ్లి విచారణ చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఉప:తహసిల్దార్ నివేదిత, సీనియర్ అసిస్టెంట్ రాజేష్ తోపాటు బి.ఎల్.వో.లు పాల్గొన్నారు.

## అడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం

**కుల్కచర్ల,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ప్రతి పేదింటి అడబిడ్డ పెళ్లిలకు అండగా ఉంటామని సర్పంచ్ శాంతి తులసి రామ్ నాయక్ అన్నారు.



బుధవారం మండల పరిధిలోని పటేల్ చెరువు తాండ గ్రామ పంచాయతీలో కొర్ర శాంతి బాయిలక్ష్మణ్ కుమార్తె అనిత వివాహానికి సర్పంచ్ శాంతి తులసి రామ్ నాయక్ తన సొంత డబ్బుతో ఒక క్వింటల్ సోన బియ్యం, 15 కేజిల వంట నూనె, మరియు 20 కూలింగ్ వాటర్ ఫిల్టర్ డబ్బాలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి తులసి రామ్ నాయక్ మాట్లాడుతూ..పేదింటి అడబిడ్డ పెళ్లిలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## షాబాద్‌లో ఇంటర్మీడియట్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతం

**షాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ మొదటి రోజు పరీక్షలు బుధవారం షాబాద్ లో ప్రశాంతంగా జరిగాయి. మండల పరిధిలోని ఆదర్శ పాఠశాల (కళాశాల) లో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో 477 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాయాల్సి ఉండగా, 477 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా ఏడు మంది విద్యార్థులు అబ్సెంట్ అయ్యారు. షాబాద్ మండల కేంద్రంలోని పిఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాల విద్యార్థులకు జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో 206 విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, 200 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా, ఆరు మంది విద్యార్థులు అబ్సెంట్ అయినట్టు మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం

**కేశంపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** వ్యక్తి అదృశ్యమైన ఘటన కేశంపేట మండల పరిధిలోని వేముల్ నర్వ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడి భార్య శ్యామల చంద్రకళ తెలిపిన వివరాల ప్రకారం కేశంపేట మండల పరిధిలోని వేముల్ నర్వగ్రామానికి చెందిన సాయి కుమార్ కులం పిచ్చకుంట్ల, వృత్తి ప్రభుత్వ ఉద్యోగి, గత ఐదుసంవత్సరాలుగా హైదరాబాదులో నివాసముంటున్నారు. ఈనెల 22వ తేదీన వేముల నర్వ గ్రామంలో పని ఉందంటూ గ్రామానికి వచ్చాడని, 23వ తేదీ అమ్మమ్మ గారి ఊరైన ఇర్విన్‌కు వెళ్తున్నానని చెప్పి తనకు రాత్రి 7 గంటలకు ఫోన్ చేసి శ్రీశైలం వెళ్తున్నానని చెప్పాడు. అప్పటినుండి తన ఫోను కలవడం లేదని తెలిసిన వారిని బంధువులను అడిగగా ఎక్కడ కూడా తన ఆచూకీ లభించలేదని అట్టి విషయమై బుధవారం కేశంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని , సాయికుమార్ భార్య శ్యామల చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నరహరి తెలిపారు.



అదృశ్యమైన సాయి కుమార్

## కుమ్మెర ఘటన కారకులను కఠినంగా శిక్షించాలి

**-సిపిఎం నాయకులు..**

**దుద్యాల్, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర ఘటనకు కారకుల ు కఠినంగా శిక్షించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుస్స చంద్రయ్య డిమాండ్ చేశారు. బలహీన వర్గాలపై అగ్రకులాల ఆధిపత్యం దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. రజక కుటుంబం పై దాడి చేయడమే కాకుండా వారి రెండు నెలల పసిబిడ్డ ను చంపిన కుమ్మెర గ్రామ సర్పంచ్, ఇతర అగ్రకుల నాయకులపై హత్య కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. పోలీసు అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ నిందితులకు వంత పాడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింలు, శ్రీహరి, వెంకటయ్య, మహేష్, బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

## షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులును కలిసిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం



మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలుతో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ఇటీవల షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన అగ్గనూర్ బస్వం షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులును అయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా షాద్ నగర్ మున్సిపల్ చైర్మెన్ అగ్గనూర్ బస్వం ను శాలువా కప్పి సత్కరించారు. అలాగే కౌన్సిలర్లు మురళి మోహన్ అప్పి, పెంటయ్యలను సన్మానించారు.

# నర్సరీలో తప్పనిసరిగా 10 ప్రైమరీ బెడ్స్ ఉండాలి

**జిల్లా ప్లాంటేషన్ సూపర్వైజర్ రామచంద్రయ్య**



మల్లారెడ్డి గూడ గ్రామంలో నర్సరీని పరిశీలిస్తున్న జిల్లా ప్లాంటేషన్ సూపర్వైజర్ రామచంద్రయ్య

**షాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** నర్సరీలో తప్పనిసరిగా పది ప్రైమరీ బెడ్స్ ఏర్పాటు చేసి, మొక్కలు ఆరోగ్యంగా ఉండేలా చూడాలని జిల్లా ప్లాంటేషన్ సూపర్వైజర్ రామచంద్రయ్య అన్నారు. షాబాద్ మండల పరిధిలోని మల్లారెడ్డి గూడ, సంకేపల్లి గూడ గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీలను బుధవారం ఆయన గ్రామ సర్పంచులు అమీర్పేట సబిత గోవర్ధన్ రెడ్డి కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చెట్ల పెంపకంలో క్రియాశీలకంగా ఉండే నర్సరీలలో నిబంధనలు అమలు చేస్తూ ఆరోగ్యకరమైన మొక్కలు పెంచాలన్నారు. ఎండాకాలంలో మొక్కలకు ఎండ వేడిని తగలకుండా షెడ్ నెట్ వేయాలన్నారు. తప్పనిసరిగా పది ప్రైమరీ బెడ్స్ వేసి, ప్రతి ప్లాంట్ లో ఎవెన్యూ ప్లాంటేజ్ సంబంధించిన లోకల్ విత్తనాలను నాటాలన్నారు. ఆయన వెంట ప్రోగ్రామ్ ఆఫీసర్ వీరా సింగ్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, పవన్ డిప్యూటీ సర్పంచ్ మాణిక్యం, ఫీల్డ్ అసిస్టెంట్ బలవంత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



## టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు

**కుల్కచర్ల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బండవెల్కిచర్ల గురుకుల పాఠశాలలో బుధవారం ఘనంగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ లక్ష్మికాంత్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులు ఇష్టంలో కష్టపడి చదివి కేవలం ఎంపిసి, బైపిసి గ్రూపులే కాకుండా వృత్తి విద్యా నైపుణ్య కోర్సులు కూడా చదువుకుంటే భవిష్యత్తులో రాణించే అవకాశం ఉంటుందని సూచించారు. రాబోయే కాలంలో ఏఐ టెక్నాలజితో విద్యార్థులకు బోధించడం జరుగుతుందని తెలియజేశారు. అదే విధంగా ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలని, పదవ తరగతి ఫలితాల్లో మంచి జీపిఏ సాధించాలని గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందుగు శ్రీనివాస్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులు,పాంబండ అలయ చైర్మన్ మహిపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, సినియర్ నాయకులు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే నా లక్ష్యం

**సర్పంచ్ పుష్పమ్మ అంజన్ రెడ్డి**

**తలకొండపల్లి, ఫిబ్రవరి25,ప్రభాత వార్త:** తలకొండపల్లి మండలము లోని వెంకటాపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష ్యం అంటుసర్పంచ్ బుజ్జారి పుష్పమ్మ అంజన్ రెడ్డి అన్నారు. బుధవారం నడుసర్పంచ అధ్యక్షతన గ్రామపంచాయతీ భవనంలో నూతన పాలకవర్గం మొదటి గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలపై యువకులు వివిధ సమస్యలు పాలకవర్గం దృష్టికి తీసుకొచ్చారు.పారిశుద్ధం,వీధిలైట్లప్రధానంగా మిషన్ భగీరథ త్రాగు నీరు గ్రామంలో అక్కడక్కడ రావడం లేదని,అలాగే గ్రామంలో పాఠశాల ఆవరణలో గుర్తుతెలియని



గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ పుష్పమ్మఅంజనరెడ్డి

యువకులు మద్యం సేవించి మద్యం బాటిల్స్ పగలగొట్టడం జరుగుతుందనీ, విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వారికి నచ్చా చెప్పాలని చర్చించారు.గ్రామ యువకులు వ్యసనాలకు దూరంగా ఉండి మన గ్రామం పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు అరులైన వారందరికీ అందే విధంగా చూస్తామని,గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో నడిపిస్తానని ఆమె గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ పుష్పమ్మ అంజన్ రెడ్డి, కార్యదర్శి అలివేలు,ఉప సర్పంచ్ సొప్పరి చంద్రశేఖర్,వార్డు సభ్యులు గొర్రె మల్లేష్, మస్క శేఖర్, బైరపాక ఇందిరమ్మ, మొగిలి శెట్టి మహేష్, ఆయిల్ పావని,జర్పుల శ్రీను,కరోబార్ రవి,ఆశా వర్కర్, జయమ్మ, రజిత, మహిళా సంఘం సభ్యులు, మాధవి, శ్రీవాణి ,గ్రామ పెద్దలు రాములు, మల్లేష్, వెంకటయ్య, నిరంజన్, అంజయ్య, శ్రీకాంత్, అంజనేయులు, పవన్, శివరాజ్,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,గ్రామ పారిశుద్ధ్య కార్మికులు,వివిధ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**దౌల్తాబాద్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండలంలోని యాంకి గ్రామంలో నేటి నుంచి మార్చి2 వరకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని టోర్నమెంట్ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ టోర్నమెంట్‌లో క్రికెట్ అభిమానులు,క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు.ఈ టోర్నమెంట్ చివరి రోజున అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్స్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్ (హకీంపేట్, కరీంనగర్, అదిలాబాద్)లలో 4వ తరగతిలో ప్రవేశాల కోసం మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థుల ఎంపికకు పోటీలు నిర్వహించటం జరుగుతుందని, అడ్మిషన్స్ కోసం ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి సూచించారు. ఈ నెల 26నుంచి మార్చి 4వ తేదీ వరకు ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మార్చి 13వ తేదీ నుంచి 17వరకు మండల స్థాయిలో ప్రవేశాల కోసం ఎంపికకు పోటీలు ఎంఇఓల ఆధ్వర్యంలో నిర్వహించబడుతాయని అన్నారు. ఆ తరువాత జిల్లా స్థాయి, ఆ తరువాత రాష్ట్ర స్థాయిలో ఎంపికలకు పోటీలు ఉంటాయన్నారు. 4వ తరగతిలో విద్యార్థుల ప్రవేశాల కోసం 8నుంచి9సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న బాలబాలికలు 1సెప్టెంబరు2017నుంచి 31ఆగస్టు 2018మధ్యలో జన్మించినవారై ఉండాలన్నారు. వయస్సు, విద్యార్హత ప్రస్తుతం చదువుతున్న పాఠశాల వారు జారీ చేసినది ఉండాలన్నారు. పుట్టిన తేదీ ధృవపత్రం గ్రామపంచాయతీ లేదా, మున్సిపాల్టీ, లేదా తహసీల్దార్ వారు జారీ చేసింది ఉండాలని సూచించారు. 3వ తరగతి ప్రోగ్రెస్‌కార్డు రిపోర్టు జిరాక్స్ పత్రాలు, ఆధార్‌కార్డు, కులధృవీకరణ పత్రం ఉండాలన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ముందుగా ప్రవేశాల కొరకు ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో ధరఖాస్తులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.